**అనుబంధం II**

**నమూనాపత్రం (ప్రోఫార్మా) నింపడానికి సూచనలు**

I. నమూనాపత్రం ను తప్పనిసరిగా దాఖలుచేయాలి :-

అ. క్రొత్త బ్యాంక్ శాఖ/కార్యాలయాలు/NAIOలు/ ఏటియంలు మొదలగాగల, ఇతర (నిర్దిష్ట)స్థాన కస్టమర్ సర్వీస్ పాయింట్ లు (సియస్ పిలు) ప్రారంభించినపుడు;

ఆ. ప్రస్తుత బ్యాంక్ శాఖ/కార్యాలయం/ NAIOలు/సియస్పిలలో వాటి స్థాయి/తపాలా చిరునామా, మూసివేత/విలీనం/రూపాంతరం/రీ-లొకేషన్/నవీకరణ, మొదలుగా గల మార్పులను నివేదించడానికి.

II. ఏకీకృత కోడ్ నంబర్ (యుసియన్) రెండు భాగాలుగా నిండిఉంటుంది, 7 అంకెల పార్ట్-I కోడ్ మరియు 7 అంకెల పార్ట్-II కోడ్.

a. పార్ట్-I కోడ్ ఈ క్రింది విధంగా నిర్వచించబడింది:

i. వాణిజ్య బ్యాంకులు మరియు ఇతర ఆర్థిక సంస్థల యొక్క శాఖలు/కార్యాలయాల 7 అంకెల ఆల్ఫాన్యుమెరిక్ కోడ్, అందు;

- ఎడమ నుంచి మొదటి మూడు అంకెలు బ్యాంక్ కోడ్ గా
- తదుపరి నాల్గు అంకెలు బ్రాంచ్ కోడ్ గా, నిలుస్తాయి.

ii. రాష్ట్ర/జిల్లా కేంద్రీయ సహకార బ్యాంకుల, రాష్ట్ర/జిల్లా భూమి తనఖా బ్యాంకుల యొక్క శాఖలు/కార్యాలయాల 7 అంకెల ఆల్ఫాన్యుమెరిక్ కోడ్, అందు;

- ఎడమ నుంచి మొదటి మూడు అంకెలు బ్యాంక్ కోడ్ గా
- తదుపరి నాల్గు అంకెలు బ్రాంచ్ కోడ్ గా, నిలుస్తాయి.

iii) ఇతర సహకార బ్యాంకులు, స్టేట్ ఫైనాన్సియల్ కార్పొరేషన్లు మరియు టూర్స్, ట్రావెల్స్, ఫైనాన్స్ & లీజింగ్ కంపనీల యొక్క శాఖలు/కార్యాలయాల 7 అంకెల ఆల్ఫాన్యుమెరిక్ కోడ్, అందు;

- ఎడమ నుంచి మొదటి ఐదు అంకెలు బ్యాంక్ కోడ్ గా
- తదుపరి రెండు అంకెలు బ్రాంచ్ కోడ్ గా, నిలుస్తాయి.

iv) పరిపాలనాపరమకాని ఇండిపెండెంట్ ఆఫీస్ లు (NAIOలు – తాత్కాలిక కార్యాలయాలు) ఎక్స్టెన్షన్ కౌంటర్లు/సెటిలేట్ ఆఫీస్/ ప్రతినిది కార్యాలయం/ క్యాష్ కౌంటర్/ ఇన్స్పెక్టరేట్/కలెక్షన్ కౌంటర్/మొబైల్ ఆఫీసు/ఎయిర్పోర్ట్ కౌంటర్/హోటల్ కౌంటర్/ ఎక్స్చేంజి బ్యూరో వంటివి: **పదహారు (16) అంకెలు** [ఈ 16 అంకెల క్యారెక్టర్ కోడ్ నందు మొదటి 5 స్థానాలు బ్యాంక్ కోడ్ కోసం (ఒకవేళ బ్యాంక్ కోడ్ 5 అంకెలలోపు ఉంటె మిగిలిన స్థానాలను సున్నా (0) తో జోడించాలి), తదుపరి 3 అంకెలు "NAI"ను ఆ తదుపరి మిగతా 8 స్థానాలు ఆల్ఫాన్యుమెరిక్ కోసం రిజర్వు చేయబడ్డాయి]. ప్రతి NAIOను బేస్ బ్రాంచ్ గా పిలవబడే ఎదో ఒక స్వతంత్ర బ్రాంచ్ కి లింక్ చేయాలి, NAIOల కోసం దరఖాస్తుచేసేటప్పుడు ఈ బేస్ బ్రాంచ్ పార్ట్ – I కోడ్ ను కూడా ఇవ్వాలి.

v. ఎటియంలు, FBCలు, (నిర్దిష్ట)స్థాన కస్టమర్ సర్వీస్ పాయింట్ లు (సియస్పిలు): **16 అంకెలు** [ (నిర్దిష్ట)స్థాన బిజినెస్ కరస్పాండంట్ కు 16 అంకెల క్రొత్త BSR కోడ్; ఎటియంలు/ సియస్పిల కు (16 అంకెల క్యారెక్టర్ కోడ్, అందులో మొదట బ్యాంక్ కోడ్ ఉండాలి, పిదప స్టింగ్ FBC లేదా ATM లేదా CSP ఆ తదుపరి మిగతా 8 స్థానాలు ఆల్ఫాన్యుమెరిక్. ఈ 16 అంకెల క్యారెక్టర్ కోడ్ నందు మొదటి 5 స్థానాలు బ్యాంక్ కోడ్ కోసం రిజర్వు చేయబడ్డాయి (ఒకవేళ బ్యాంక్ కోడ్ 5 అంకెలలోపు ఉంటె మిగతా స్థానాలను సున్నా (0) తో జోడించాలి)].

b. పార్ట్-II కోడ్ ( 7 అంకెల ఆల్ఫాన్యుమెరిక్ కోడ్) బ్యాంకుల వివిధ క్యాటగిరీలతో నిమిత్తంలేకుండా ఈ క్రింది విధంగా నిర్వచించబడింది,:

- ఎడమ నుంచి మొదటి మూడు అంకెలు జిల్లా కోడ్ గా
- తదుపరి మూడు అంకెలు జిల్లాలో సెంటర్ కోడ్ గా,
- తుది ఒకే ఒక అంకె జనాభా శ్రేణి (రేంజ్) గా, నిలుస్తుంది.

III. మేళా లేదా ఎక్సిబిషన్ లలో తెరిచే తాత్కాలిక ఆఫీస్ ల కోసం ప్రోఫార్మాను దాఖలు చేయనవసరం లేదు.

IV. ప్రభుత్వ రంగ బ్యాంకులతో సహా అన్ని బ్యాంకులు పూర్తి ప్రోఫార్మాను దాఖలుచేసిన తరువాత మాత్రమే, పార్ట్ I కోడ్ మరియు పార్ట్ II కోడ్ లను సిస్టం ద్వారా జనరేట్ చేయాలి. ఏ బ్యాంక్ అయినా పార్ట్-I కోడ్ ను ముందుగా కేటాయించకూడదు.

V. ఒక NAIOను పూర్తి స్థాయి శాఖ / కార్యాలయం లేదా విపర్యయంగా అప్‌గ్రేడ్ చేయడం రూపాంతరం గా పరిగణించాలి. తదనుగుణంగా, రూపాంతరం కోసం ప్రొఫార్మా అప్లికేషన్‌లో నింపాలి. రూపాంతరం తరువాత పాత రికార్డు మూయబడుతుంది, క్రొత్త యూనిట్ కు క్రొత్త పార్ట్-I కోడ్ జనరేట్ అవుతుంది.

VI. సిస్టం లో తమ సమాచారాన్ని నవీకరణ చేయడంలో, బ్యాంకులే పూర్తి భాధ్యత వహిస్తాయి.

VII. ఒకతడవ సమాచారాన్ని ఇస్తే, అది తొలగించబడదు. సిస్టం లో ఉపలభ్యమైన మిగతా హిస్టరీ తో దానిని నవీకరణం చేయవచ్చు.

VIII. జనాభా శ్రేణి (రేంజ్) కోడ్ మరియు జనాభా గ్రూప్ కోడ్ మధ్య సంబంధం దిగువన చూపబడింది:

| ఏకీకృత కోడ్ నంబర్ పార్ట్ II చివరి అంకె [జనాభా శ్రేణి (రేంజ్) కోడ్] | జనాభా శ్రేణి (రేంజ్) | టయర్ (Tier) | జనాభా గ్రూప్ | జనాభా గ్రూప్ కోడ్ |
|---|---|---|---|---|
| 1 | 4999 వరకు | 6 | *గ్రామీణ* | *1* |
| 2 | 5000 నుండి 9999 వరకు | 5 | | |
| 3 | 10,000 నుండి 19,999 వరకు | 4 | *సెమి-అర్బన్* | *2* |
| 4 | 20,000 నుండి 49,999 వరకు | 3 | | |
| 5 | 50,000 నుండి 99,999 వరకు | 2 | | |
| 6 | 1,00000 నుండి 1,99,999 వరకు | 1 | *అర్బన్* | *3* |
| 7 | 2,00,000 నుండి 4,99,999 వరకు | 1 | | |
| 8 | 5,00,000 నుండి 9,99,999 వరకు | 1 | | |
| 9 | 10 లక్షలు మరియు ఆ పైన | 1 | *మెట్రోపాలిటన్* | *4* |

**ప్రోఫార్మా లోని అంశాల వివరణలు**

**వివరణ నం.1:**

లాగిన్ యోగ్యతాధారాలపై ఆధారపడి ఉంటుంది. బ్యాంక్ కోడ్, బ్యాంక్ పేరు, బ్యాంక్ క్యాటగిరి మరియు బ్యాంక్ గ్రూప్ సిస్టమ్ ద్వారా చదివగలందులకు మాత్రమే ప్రదర్శించబడతాయి.

**వివరణ నం.2:**

క్రొత్త దానిని చేర్చడానికి లేదా ఉన్నదానిని నవీకరించడానికి డ్రాప్-డౌన్ మెనూ నుంచి ఎంపిక చేయాలి.

**<u>వివరణ నం.3.1 & 3.2:</u>**

ఒకవేళ ప్రోఫార్మా ఇపుడున్న యూనిట్ లో సమాచారం నవీకరించడానికైతే, పార్ట్-I కోడ్ ఆధారంగా యూనిట్ ఎంపికచేయబడి మరి ఎప్పటినుంచి మారిందో తెలిపే తేదీతో అవసరం మేరకు సమాచారం నవీకరణ జరగాలి.

**<u>వివరణ నం.4:</u>**

పార్ట్-I కోడ్ ఆధారంగా యూనిట్ ఎంపికచేయబడి, మరి బ్రాంచ్ ని ఆఫీస్ కు, బ్రాంచ్ నుండి NAIOకు లేదా ఆఫీస్ నుండి NAIOకు లేదా విపర్యయంగా, రూపాంతరం చేయడంలో, రూపాంతరం ప్రక్రియ నడపబడాలి మరియు ఏ తేదీ నుండి రూపాంతరం చెందిందో తెలుపబడాలి.

**<u>వివరణ నం.5.1:</u>**

ఒకవేళ ప్రోఫార్మా క్రొత్త బ్రాంచిని చేర్చదానికయితే, బ్యాంక్ బ్రాంచి పద్ధతి ప్రక్రియ నడపబడాలి.

<u>వివరణ నం.5.2</u>:

సహకార బ్యాంక్ ల కోసం అయితే వర్తించదు.

**<u>వివరణ నం.6:</u>**

ఒకవేళ ప్రోఫార్మాక్రొత్త కార్యాలయం కోసం అయితే, కార్యాలయం ఏ రకమో 6.2, 6.3, 6.4, 6.5, 6.6 నుండి ఎంచుకోవాలి. ఇక్కడ పేర్కొనబడని ఏ ఇతర రకమైనా, 6.7 ఎంచబడాలి మరియు యాక్టివిటీ వివరాలు పేర్కొనబడాలి. 6.2 లో పేర్కొన్నది పరిపాలనా కార్యాలయ మయితే, 6.3, 6.4, 6.5 లేదా 6.6 లో పేర్కొన్న ఏ కార్యాచరణమయినా తరువాత 6.2 ఎంచబడాలి మరియు తదనుగుణంగా, వారు చేసే కార్యకలాపాలను 16.2 లో ఎంచుకోవాలి.

**<u>వివరణ నం.7</u>**

**ఒకవేళ ప్రోఫార్మా క్రొత్త NAIO కోసం అయినచో, NAIO సరియైన రకాన్ని 7.1, 7.2, 7.3, 7.4, 7.5, 7.6 నుండి ఎంచుకోవాలి. ప్రతి NAIO రకం కోసం, ప్రత్యేక ప్రోఫార్మా సమర్పించాలి. ఇక్కడ పేర్కొనబడని మరేఇతర NAIO అయితే, 7.7 ను విధిగా ఎంచుకోవాలి మరియు NAIO వివరాలు మరి దాని కార్యకలాపాలను విధిగా పేర్కొనాలి.**

**వివరణ నం.7.8**

బేస్ బ్రాంచ్/కార్యాలయం యొక్క పార్ట్-I కోడ్ పెర్కొనబడాలి.

**వివరణ నం.8**

ఒకవేళ ప్రోఫార్మా మరేఇతర క్రొత్త (నిర్దిష్ట) స్థిర CSP అయినా, (నిర్దిష్ట స్థిర) CSP రకాన్ని విధిగా ఎంచుకోవాలి.

**వివరణ నం.8.1**

ఎలక్ట్రానిక్ (8.1.1) లేదా సిబ్బందియుతం (8.1.2)లలో ఏ సేవా మాధ్యమం ద్వారా సేవలు అందిస్తారో ఎంచుకోవాలి.

**వివరణ నం.8.1.1.1, 8.1.1.2, 8.1.1.3, 8.1.1.4 & 8.1.1.5**

ఒకవేళ సేవా మాధ్యమం ఎలక్ట్రానిక్ (8.1.1)ను ఎంచుకొంటే, ఎలక్ట్రానిక్ సేవారకాన్ని విధిగా ATM (8.1.1.1), CRM (8.1.1.2), CDM (8.1.1.3), ఎలక్ట్రానిక్ కియోస్క్ (8.1.1.4), ఈ-లాబీ (8.1.1.5) నుండి విధిగా ఎంపికజేయాలి. ప్రతి ఎలక్ట్రానిక్ సేవారకానికి, ప్రత్యేక ప్రోఫార్మా ను తప్పక సమర్పించాలి.

**వివరణ నం.8.1.1.6**:

ఎలక్ట్రానిక్ (నిర్దిష్ట) స్థిర CSP ఇచట పేర్కొనని మరేఇతర కార్యకాలాపాలు నిర్వహించినా, 8.1.1.6 ను విధిగా ఎంచుకొనాలి మరియు ఆ కార్యకాలాపాల వివరాలను పేర్కొనాలి.

**వివరణ నం.8.1.2.1**:

(నిర్దిష్ట) స్థిర CSP సిబ్బందియుతమైన మాధ్యమం ద్వారా సేవల్ని అందిస్తే, అపుడు వివరణ నం.8.1.2.1 ను విధిగా ఎంపికజేయాలి.

**వివరణ నం.8.1.3:**

(నిర్దిష్ట) స్థిర CSP ఆన్-సైట్ /ఆఫ్-సైట్ అయితే, ఈ రెండింటిలో సరైన పొజిషన్ ను టిక్ చేయాలి.

**వివరణ నం.8.2:**

బేస్ బ్రాంచ్/కార్యాలయం పార్ట్-I కోడ్ ను, ఒకవేళ వర్తిస్తే, పేర్కొనాలి.

**వివరణ నం.9.1:**

బ్రాంచ్/కార్యాలయం/NAIO/ఇతర (నిర్దిష్ట) స్థిర CSPల పేర్లను వ్రాయాలి.

**వివరణ నం.9.2:**

సాధారణ అనుమతి క్రింద బ్రాంచ్/కార్యాలయం/NAIO/ఇతర (నిర్దిష్ట) స్థిర CSPలను తెరవడానికి బ్యాంక్ కు అనుమతి ఉంటె, అటువంటి బ్యాంకులు 9.3, 9.4, 9.5 మరి 9.6 లను నింపరాదు. సిస్టం ఆటోమేటిక్ గా ఎంపిక చేస్తుంది. లేకపోతే, ఆధరైజేషణ్/అనుమతి/లైసెన్స్ తో అని టిక్ చేయాలి.

**వివరణ నం.9.3:**

ఒకవేళ లైసెన్స్/ఆధరైజేషణ్ నంబర్ (ఆర్బీఐ కేంద్రీయ/ప్రాంతీయ కార్యాలయం నుండి పొందిన) ఉంటె దానిని వ్రాయాలి, లేకపోతె దానిని తరువాత నవీకరణ చేయాలి.

**వివరణ నం.9.4:**

ఖచ్చితమైన లైసెన్స్/ఆధరైజేషణ్ నంబర్ ను వ్రాయాలి.

**వివరణ నం.9.5 & 9.6:**

ఆధరైజేషణ్ సంవత్సరం గడువు ముగిసిన తరువాత లేదా ఆర్బీఐ లైసెన్స్ జారీ తేదీ నుండి నిర్దేశించిన తారీఖు ముగిసిన తరువాత బ్రాంచ్/కార్యాలయం/NAIO/ఇతర (నిర్దిష్ట) స్థిర CSPలు తెరవబడితే, లైసెన్స్ పునరుద్ధరణ చేయబడిందా / లేదా అనేది దయచేసి సూచించాలి; ఒకవేళ లైసెన్స్ పునరుద్ధరణ జరిగితే, సూచన నంబర్ మరియు పునరుద్ధరణ తారిఖు ను పేర్కొనాలి.

**వివరణ నం.9.7:**

కరెన్సీ చెస్ట్ గా నిర్వహణ చేయకపోతే, ఏ కరెన్సీ చెస్ట్ (బ్రాంచ్/కార్యాలయం)కు లింక్ చేయబదినదో వారి పార్ట్-I కోడ్ ను పేర్కొనాలి.

**వివరణ నం.10:**

బ్రాంచ్/కార్యాలయం/NAIO/ఇతర (నిర్దిష్ట) స్థిర CSP ల MICR కోడ్ ను పేర్కొనాలి.

**వివరణ నం.11:**

బ్రాంచ్/కార్యాలయం/NAIO/ఇతర (నిర్దిష్ట) స్థిర CSP ల IFSC కోడ్ ను పేర్కొనాలి.

**వివరణ నం.12:**

బ్రాంచ్/కార్యాలయం/NAIO/ఇతర (నిర్దిష్ట) స్థిర CSPల బ్యాంక్ అంతర్గత సిస్టం (CBS) కోడ్ ను పేర్కొనాలి.

**వివరణ నం.13.1, 13.2, 13.3, 13.4 & 13.5:**

డ్రాప్-డౌన్ మెనూ నుండి దేశ, రాష్ట్ర, జిల్లా, ఉప జిల్లా మరియు రెవిన్యూ కేంద్రం పేర్లను ఎంచుకోనాలి. ఒకవేళ విదేశీయ బ్యాంకింగ్ యూనిట్ అయితే, ఆ దేశం పెరోకటే తప్పనిసరి.

**వివరణ నం.13.6.1 & 13.6.2**

దేశీయ అలాగే విదేశీయ బ్యాంకింగ్ యూనిట్ ల పూర్తి చిరునామా వివరంగా వ్రాయాలి.

**వివరణ నం.13.6.3& 13.6.4**

దేశీయ బ్యాంకింగ్ యూనిట్ అయితే తపాలా కార్యాలయం పేరు మరియు దాని పిన్ నంబర్ వ్రాయబడాలి.

**వివరణ నం.13.7**

భౌగోళిక స్థితిగతులు అంటే రేఖాంశాలు మరియు అక్షాంశాలు (6 డెసిమల్ ప్లేస్ వరకు) వ్రాయబడాలి.

**వివరణ నం 13.8.1**

బ్రాంచ్/కార్యాలయం/NAIO విషయంలో, బ్రాంచ్/కార్యాలయం/NAIO ఇన్-ఛార్జ్ హోదా ఇవ్వబడాలి.

**వివరణ నం 13.8.2, 13.8.3, 13.8.4 & 13.8.5:**

ల్యాండ్-లైన్ నంబర్ STD కోడ్ తో, మొబైల్ నంబర్, ఫ్యాక్స్ నంబర్ (ఉంటె) మరియు ఈ-మెయిల్ ఐడి విధిగా ఇవ్వాలి.

**వివరణ నం.14**

బ్యాంకింగ్ యూనిట్ ఫుల్-టైం లేదా పార్ట్-టైం అనేదాన్ని ఎంపిక చేయాలి మరియు ప్రతి రోజు ఏయే వేళల్లో తెరిచిఉంచబడుతుందో పెర్కొనబడాలి.

**వివరణ నం.15**

బ్యాంకింగ్ యూనిట్ క్రింద పనిచేసే అదనపు సేవా సెంటర్లను డ్రాప్-డౌన్ మెనూ నుండి ఎంపికచేయాలి. ప్రతి సెంటర్ కు సంబంధిత రాష్ట్రం, జిల్లా మరియు ఉప-జిల్లా ను విధిగా పేర్కొనబడాలి.

**వివరణ నం.16.1:**

బ్యాంక్ శాఖలు అందించే వివిధ సేవలు విధిగా ఎంచబడాలి. బ్రాంచ్ ఒకటికంటే ఎక్కువ సేవలను అందిస్తే అనేక ఎంపికలను ఎంచుకోవాలి. ఇక్కడ పేర్కొనని మరేఇతర సేవలను బ్రాంచ్ అందిస్తే, అపుడు 16.1.13 ను విధిగా ఎంచబడాలి మరియు వాటి పూర్తి వివరాలు పెర్కొనబడాలి.

**వివరణ నం. 16.2:**

బ్యాంక్ కార్యాలయాలు అందించే వివిధ సేవలు విధిగా ఎంచబడాలి. ఒకటికంటే ఎక్కువ సేవలను కార్యాలయం గనుక అందిస్తే ఎంపికలు అనేకం చేయాల్సిన అగత్యం ఉంది. ఇక్కడ పేర్కొనని మరేఇతర సేవలనైనా కార్యాలయం గనుక అందిస్తే, అపుడు 16.2.11 ను కూడా ఎంచుకొనాలి మరి దానిని పూర్తి వివరాలతో పెర్కొనాలి.

**వివరణ నం.17:**

ఒకవేళ బ్రాంచ్ గాని/కార్యాలయం గాని ఫారెక్స్ యాక్టివిటీ నిర్వహిస్తే [ఫారిన్ ఎక్స్చేంజ్ బిజినెస్ (16.1.9) లేదా ఫారెక్స్ కార్యాలయం (16.2.3)ను ముందుగా తప్పక సెలెక్ట్ చేసుండాలి] అపుడు 17.1 లో అధీకృత డీలర్ క్యాటగిరి ని మరియు 17.2 లో ఆధరైజేషన్ తేదిని తెలియచేయాలి.

**వివరణ నం.17.3:**

ఒకవేళ 17.1 లో అదీకృత డీలర్ క్యాటగిరి 'సి' ను సెలెక్ట్ చేస్తే, అపుడు లింక్ ఆఫీస్ పార్ట్-I కోడ్ ను తప్పక పేర్కొనాలి.

**వివరణ నం.18:**

అన్య విశేషణాలు

**వివరణ నం.18.1:**

ప్రోఫార్మా ఇతర ఫిక్స్ డ్ లొకేషన్ CSPలు – ఎలెక్ట్రానిక్ సర్వీసెస్ (8.1.1) వాటి కోసమైతే, అవి సిబ్బందియుతం లేదా సిబ్బందిలేకుండానా అనేదానిని పేర్కొనాలి.

**వివరణ నం.19:**

ఆర్బీఐ కి తెలుపడానికి ఏదైనా అంశం మిగిలియున్నా లేదా అన్య అదనపు సమాచారమేదైనా ఉన్నా, దాని పూర్తి వివరాలు ఇవ్వాల్సిఉంటుంది.

**వివరణ నం.20:**

డిసిబిఆర్/డిసిబియస్ అనుమతి తరువాత పార్ట్-I సిస్టం ద్వారా జనరేట్ అవుతుంది.

**వివరణ నం.21:**

పార్ట్-II సిస్టం ద్వారా జనరేట్ అవుతుంది.

**సూచన: మరింత వివరణ కోసం ఈ క్రింది వారిని సంప్రదించండి లేదా వారికి వ్రాయండి:**

**ది డైరెక్టర్,**

**బ్యాంక్ బ్రాంచ్ స్టాటిస్టిక్స్ డివిజన్,**

**డిపార్టుమెంట్ ఆఫ్ స్టాటిస్టిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ మేనేజ్మెంట్,**

**భారతీయ రిజర్వు బ్యాంక్, కేంద్రీయ కార్యాలయం,**

**సి-9, ఆరవ అంతస్తు, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్,**

**బాంద్రా (ఈస్ట్), ముంబాయి-400 051**